జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ !

ప్రియ భగవద్బంధువులందరకు !

మన జనగామ నగరవాసుల పుణ్యఫలము జన్మాంతర సుకృతవిశేషము వలన బాణాపురములో వెలసిన అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన కలియుగ శ్రీవేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రము మూడు పుష్కరములు పూర్తయిన శుభసందర్భమును పురస్కరించి సర్వజ్ఞుడు సర్వశక్తుడు అవాప్త సమస్తకాముకుడు నిరుపాధిక సర్వశేషి నిరవధిక కారుణ్య ప్రవాహము చేత ఆశ్రితులకు యథాధికారముగా పుత్ర,మిత్ర, కళత్ర, క్షేత్రాది మోక్షపర్యంతములగు సమస్త వాంఛితములను ఈడేరుస్తూ కలియుగ ప్రత్యక్షదైవమై కోరిన వార్కి కొంగుబంగారములా విలసిల్లుతున్న మన వేంకటేశ్వరస్వామికి విశేషమైనసేవగా తృతీయపుష్కరప్రయుక్త సర్వారిష్ట శాంతి గ్రహనక్షత్రానుకూలతా సిద్ధిప్రద శ్రీ మహాసుదర్శనయాగ మహోత్సవము అత్యంత వైభవోపేతముగా జరుపుకొనుచున్నాము.

శ్రీమన్నారాయణుడు లోకములో సంచరించు ప్రాణులను ఉద్ధరించడానికి ఎన్నో రూపములు ధరించాడు. అలా ధరించిన అసాధారణ దివ్యమంగళ విగ్రహాన్ని సర్వాంగ సుందరముగా సర్వులకు ఆశ్రయముగా సర్వాభరణ భూషితుడై సర్వాయుధోపేతముగా ప్రకటిస్తాడు. భగవంతుడు సర్వకళ్యాణగుణ పూర్ణుడై ఉంటాడు. సామాన్యులమైన మనకు అందుబాటులోఉండి సర్వఫలప్రదుడవుతూ ఆరాధనలను అందుకుంటాడు. కనుక భగవంతుడి సర్వాయుధములకు నాయకుడు శ్రీ సుదర్శనపెరుమాళ్. ఈయనకు విష్ణుసంకల్ప వృక్షమని, శ్రీమహాలక్ష్మీ యొక్క క్రియాశక్తియని, శుభాశ్రయుడని సుదర్శనస్వామికి నామములు.

పరమాత్మ దివ్యాయుధములలో ప్రధానమైనది సుదర్శనము. సు - అనగా శుభమని (మంచి), దర్శనము - దృష్టి జ్ఞానము అని = శుభములను స్పష్టముగా దర్శింపచేయునది అని భగవానుని క్రియా, జ్ఞాన, రక్షణ స్వరూపంగా ఆరాధిస్తారు. స్వామి సంకల్పానుసారము శిష్టులను రక్షిస్తూ దుష్టులను శిక్షిస్తు ఉండుటయేగాక దేవతలకందరకు రక్షకుడు శ్రీసుదర్శనస్వామియే! మనలో ఉండే అరిష్టములు తొలగించి మనకు కావల్సిన శాంతి, సౌఖ్య, కీర్తి, ఆరోగ్య, ఐశ్వర్య, భూ, గృహ, ధన, ధాన్య, వివాహ, ఉద్యోగ, విద్య, ఆయుష్య, వ్యాపార, వస్త్ర, వాహన, సంపదలు అనుగ్రహించమని స్వామిని ప్రార్థిస్తే వీటన్నింటిని శ్రీ సుదర్శన భగవానుని ద్వారా స్వామి కృపని కల్గిస్తాడు. శ్రీమన్నారాయణునకు అత్యంత ప్రీతిపాత్రుడు శ్రీసుదర్శన భగవానుడు.

శ్రీమత్పరమహంస పరివ్రాజకులు జగదాచార్యులు అభినవరామానుజులు శ్రీశ్రీశ్రీ త్రిదణ్డి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయరు స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ పరాభవ నామ సం॥ర ఆషాఢ శు॥ పంచమిలు శనివారము తేది 18-07-2026 మొదలు ఆషాఢ శు॥ దశమి గురువారము తేది 23-07-2026 వరకు మన జనగామ పట్టణము బాణాపురములో వేంచేసియున్న శ్రీవేంకటేశ్వరస్వామివారి దివ్యక్షేత్రములో తృతీయ పుష్కరోత్సవములు అత్యంత వైభవోపేతముగా సాక్షాత్కరింపచేసుకోవడము ఈ ప్రాంతవాసులమీద శ్రీవారి నిర్హేతుకకృప అవ్యాజమైన ప్రేమ, ఇంతటి మహాత్కార్యములో మనమంతాపాల్గొని శ్రీవారి పరిపూర్ణ అనుగ్రహమును పొందుదాం!!

సుదర్శన మహాజ్వాల। కోటిసూర్య సమప్రభ।
అజ్ఞానాంధస్య మే నిత్యం। విష్ణోర్మార్గం ప్రదర్శయ॥

రండి! తరలిరండి! దర్శించండి! ఆనందించండి! అనుభవించండి!!

జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ !

జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ !

## కార్యక్రమ వివరములు

**తేది:18-07-2026 శనివారము :** సా॥ 5:30 ని॥ల నుండి శ్రీవిష్వక్సేనారాధన, స్వస్తివాచనము, రక్షాబంధనము,ఋత్విగ్వరణము, మృత్సంగ్రహణము, అంకురారోపణము, శాత్మర, తీర్థప్రసాదగోష్ఠి.

### ప్రతినిత్యము ఉదయము

ఉ॥ 8:00 నిత్యవిధులు, చతుస్థానార్చనలు శ్రీసుదర్శన మూలమంత్ర హవనాదులు, వేదేతిహాస పురాణ ప్రబంధ పారాయణములు, నిత్యపూర్ణాహుతి,శాత్మర, తీర్థప్రసాద గోష్ఠి.

### సాయంత్రము

సా॥ 5:00 గం॥ల నుండి సామూహిక శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణము, చతుస్థానార్చనలు, వేదేతిహాసపురాణ ప్రబంధ పారాయణములు, మూలమంత్రహవనాదులు, నిత్య పూర్ణాహుతి, శాత్మర, తీర్థప్రసాద గోష్ఠి.

**ప్రతిరోజు శ్రీ జీయరుస్వామివారి శ్రీ హస్తములతో ఉ॥ 8:30 నుండి తీర్థగోష్ఠి**
**ఉదయము, సాయంకాలము శ్రీవారి ప్రవచనములు జరుగును**

## విశేష కార్యక్రమములు



**తేది:19-07-2026 ఆదివారము :** ఉ॥ 10:00 గం॥ల నుండి సంతానార్థులకు, వివాహో, ఆరోగ్యము కారకు శ్రీ వైనతేయ యిష్ఠి శ్రీస్వామివారిచే మంత్రోపదేశములు సమాశ్రయణములు (పంచసంస్కారములు)



**తేది: 20-07-2026 సోమవారము :** ఉ॥ 10:00 గం॥ల నుండి ఉగ్రరథ భీమరథ ఐంద్రీ సహస్రచంద్ర దర్శన నక్షత్ర శాంతి విశేషహవనములు, వృద్ధదంపతీ ఆరాధన (వృద్ధ వరివస్య) సా॥ కవిసమ్మేళనము.



**తేది:21-07-2026 మంగళవారము :** ఉ॥ 10:00 గం॥ల నుండి జయము, ప్రయోగాది శత్రు బాధ నివారణ, ఆయుష్యము, ఆరోగ్యము కారకు శ్రీసుదర్శనేష్ఠి, శ్రీసుదర్శన పెరుమాళ్ ఆరాధన. సా॥ భరతనాట్య ప్రదర్శన (నర్సింహరావు బృందంచే).



**తేది:22-07-2026 బుధవారము :** ఉ॥ 10:00 గం॥ల నుండి ఋణవిమోచనము, సంపదలు, వ్యాపారాభివృద్ధి, సుఖసౌఖ్యములు, ఐశ్వర్యాభివృద్ధి కారకు శ్రీలక్ష్మీనారాయణయిష్ఠి, శ్రీలక్ష్మీనారాయణఆరాధన. సా॥ శ్రీ విశ్వరూప సందర్శన సేవ, అమృతసుధ.

జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ ! జై శ్రీమన్నారాయణ !